తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శుక్రవారం 26-04-2024 పేజీల్-12



# కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుంది

**నిజామాబాద్ జిల్లాలో బీజేపీ గెలుపు ఖాయం**
**మెజార్టీ కోసం పోటీ చేస్తున్నాం: బీజేపీ ఎంపీ లక్ష్మణ్**

హైదరాబాద్,ఏప్రిల్25: కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని బీజేపీ రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ లో బీజేపీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో బీజేపీ గెలుపు ఖాయం.. మెజార్టీ కోసం పోటీ చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డు సాధించి మాట నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం ల ఓట్ల కోసం మైనారిటీ జపం చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు ఉద్యోగాల్లో 15శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ చెప్పింది

మిగతా 2లో..

# పేదలు గౌరవంగా బతకాలంటే ఇల్లు తప్పకుండా కావాలి

కొమురం భీం కాలనీ వాసులది న్యాయమైన డిమాండే

తుడుం దెబ్బ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం

సీఎంను కలసి సమస్యను విన్నవిద్దామని భరోసా



కొమురం భీం,ఏప్రిల్25: కొమురం భీం కాలనీ వాసులు చేస్తున్న పోరాటానికి కోదండరాం మద్దతు పలికారు. కొమురం భీం కాలనీ వాసుల ది న్యాయమైన డిమాండే అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మావల శివరులోని కొమురం భీం కాలనీలో ఆదివాసీలు వేసుకున్న గుడిసెల ప్రాంతంలో తుడుం దెబ్బ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కొమురం భీం కాలనీ వాసుల ది న్యాయమైన డిమాండే అని కలెక్టర్ ను మరో సారి కలిసి దరఖాస్తులు ఇవ్వాలని పేర్కొన్నారు. వారికి అండగా ఉంటానని.. సీఎంను కలసి సమస్యను

మిగతా 2లో..



# 400సీట్లలో ఒకటి గెలిచాం

## ఇంకా 399 గెలవాల్సి ఉంది

## బండి సంజయ్ నామినేషన్‌లో గుజరాత్ సిఎం

కరీంనగర్,ఏప్రిల్25: కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. వీరంతా వెంటరాగా రిటర్నింగ్ అధికారికి బండి సంజయ్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు బండి సంజయ్ నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ నేతలు విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కులేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రబాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు.

మిగతా 2లో..



# ఎన్నికల వేళా.. భానుడి భగభగలు

**దేశ వ్యాప్తంగా భారీ ఉష్ణోగ్రతలు నమోదు**
**ఒడిశాలో3.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**
**ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయన్న వాతావరణ శాఖ**

న్యూఢిల్లీ,ఏప్రిల్25: దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సెకండ్ విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే కేంద్ర వాతావరణ శాఖ బాంబ్ పేల్చింది. పోలింగ్ జరగబోయే రాష్ట్రాల్లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలకు సంబంధించి గురువారం నమోదైన ఉష్ణోగ్రతల లిస్టును ఐఎండీ విడుదల చేసింది. ఒడిశాలోని ఝుర్సుగూడ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు పేర్కొంది. ఇక కోల్‌కతాలోనూ భారీగానే ఉష్ణోగ్రత నమోదైంది. ఇక దక్షిణ పశ్చిమ బెంగాల్‌లో రెడ్ అలర్ట్ ప్రకటించింది.ఇదిలా ఉంటే మరిన్ని రోజులు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అయితే ఈ ఎఫెక్ట్ పోలింగ్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ఎన్నికల సంఘం ఆందోళన చెందుతోంది. ఇప్పటికే ఆయా ఏర్పాట్లు చేసినా.. ఓటు వేసేందుకు ప్రజలు భయపడతారేమోనని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బీహార్‌లో పోలింగ్ సమయాన్ని పెంచింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకే పోలింగ్ జరగనుంది. కానీ ఇక్కడ రెండు గంటల పాటు పొడిగించారు. అంటే సాయంత్రం 6 గంటల వరకు

మిగతా 2లో..

# పేదలు గౌరవంగా బతకాలంటే ఇల్లు తప్పకుండా కావాలి

మొదటిపేజీ తరువాయి..

విన్నవిద్దామని భరోసా ఇచ్చారు. ఇల్లు అనేది హక్కని.. పేదలు గౌరవంగా బతకాలంటే ఇల్లు తప్పకుండా కావాలని తెలిపారు. అది ప్రభుత్వం కల్పించాలని సుప్రీం కోర్టు చెప్పిన తీర్పును గుర్తుచేశారు. వారి మద్దతు ఇస్తున్నట్లు కోదండ రాం తెలిపారు.ఆ అధికారం అమలు కావాలని ఆశించారు. సుప్రీం కోర్టు చెప్పినట్టుగా ప్రభుత్వం చేయాలని కోరారు. పట్టా కావాలి.. ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై పని చేసేలా ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై కొంత మంది అనవసర ప్రచారం చేస్తున్నారన్నారు. పని ఉంటే నే బస్సులో పోతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం పేదలకు పని చేసేలా ఉందన్నారు. ఆలోపు భూమి మీద నుంచి జరగవద్దని స్పష్టం చేశారు. హక్కులు వస్తాయి%ౌ% నిరాశ పనికి రాదు.. ఐక్యంగా పోరాడితే సాధించ వచ్చని పిలుపునిచ్చారు.

# ఎన్నికల వేళా.. భానుడి భగభగలు

మొదటిపేజీ తరువాయి..

పోలింగ్ జరగనుంది.శుక్రవారం జరిగే రెండో విడత పోలింగ్‌లో కేరళలోని మొత్తం 20 స్థానాలకు, కర్ణాటకలోని మొత్తం 28 స్థానాల్లో 14 స్థానాలకు, రాజస్థాన్‌లో 13, మహారాష్ట్ర 08, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఐదు స్థానాల చొప్పున, అస్సాం, బీహార్, చత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌లో ఒక్కో రాష్ట్రంలో 03 స్థానాలకు, మణిపూర్, త్రిపుర, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో ఒక్కో సీటుకి ఎన్నికలు జరగనున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుంది

మొదటిపేజీ తరువాయి..

నిజం కాదా? అని ప్రశ్నించారు. మోడీ వాస్తవం మాట్లాడుతుంటే.. రాజకీయంగా ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుందన్నారు. మోడీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటే కాంగ్రెస్ సహించ లేక కర్ణాటకలో ముస్లింలను బీసీలో చేరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత కు బెయిల్ ఎందుకు ఇవ్వరు అని మాజీ సీఎం న్యాయ స్థానాలను ప్రశ్నించడం అంటే ఎంత నిరాశలో ఉన్నారో అర్థం చేసుకోవాలన్నారు.ఇక ఆయన బిడ్డపై ప్రేమతో బీజేపీపై నిందలు వేయాలని చూస్తున్నారని, కేసుతో సంబంధం ఉన్నవారు లొంగిపోయి నిజాలు బయటపెడుతుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. అంతే కాకుండా.. కేసీఆర్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లేనని, పార్టీ ఫిరాయింపులను హోల్‌సేల్‌గా ప్రోత్సహించారని, మంత్రి పదవులు దిగజారి రాజకీయం చేశారని మండిపడ్డారు. బీజేపీ ఏ ప్రభుత్వాన్ని పడగొట్టదని, బీజేపీకి ఎలా సాధ్యమని అన్నారు. ఇక.. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా 8 సీట్లతో అధికారంలోకి రావడానికి బీజేపీయే అధికారంలో ఉంది. అంతేకాకుండా.. పైగా బీఆర్ఎస్‌కు 17 స్థానాల్లో డిపాజిట్లు దక్కితే ఆకాశమే హద్దు అని, ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేదన్నారు. అన్ని పార్టీల కంటే బీజేపీయే ఎక్కువగా గెలుస్తోందని తెలిపారు. సికింద్రాబాద్‌లో తమదే గెలుపు ఖాయమని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.. మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు.



# 400సీట్లలో ఒకటి గెలిచాం

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామన్న ఆయన, ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోదీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోదీని ఆశీర్వదించండి.. తెలంగాణ సంక్షేమాన్ని మోదీ చూసుకుంటారన్నారు భూపేంద్రబాయి. నరేంద్ర మోదీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపి, భారత విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత నరేంద్ర మోదీకే దక్కిందన్నారు. మా కెప్టెన్ మోదీ..కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని ప్రశ్నించారు బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. తనను ఓడగొట్టడానికి ఆ రెండు పార్టీలు ఏకమయ్యాయని మండిపడ్డారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందన్నారు బండి సంజయ్. దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీ వైపు చూస్తోందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు

కొల్చారం ప్రజాజ్యోతి : పంచాయతీ నుండి పార్లమెంట్ కు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కోరారు. గురువారం మండలం లో దుంపలకుంట, రంగంపేట, సంగాయపేట,చిన్నగన్ పూర్, పోతంశెట్టి పల్లి,అప్పాజీపల్లిలా రోడ్ షో నిర్వహించి మండల కేంద్రం కొల్చారం లో మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ని గెలిపించి సోనియా గాంధీ కీ గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణంలోఇప్పటికి 31 కోట్లు మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని తెలిపారు. 2 వందల యూనిట్లు లోపు జీరో విద్యుత్ బిల్లు,గత 10 ఏళ్ల నుండి ఒక్క రేషన్ కార్డు ఐనా గత ప్రభుత్వం ఇచ్చిందా అని ప్రశ్నించారు. ఇల్లు లేని వారికీ స్థలం ఉంటే ఇంటి నిర్మాణం కొరకు 5 లక్షలు ఇస్తున్న ప్రభుత్వం ను ఆశీర్వదించాలని కోరారు. బిసి బిడ్డగా అవకాశం వచ్చింది గెలిపిస్తే కేంద్రం నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా స్థానికంగా ఉంటా సమస్య లు పరిష్కరిస్తానని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రతి ష్టత్మాకంగా తీసుకోని అభ్యర్థి మధును గెలిపించాలన్నారు.బి ఆర్ ఎస్ ఇచ్చిన హామీలు ఎన్ని నేరవేర్చినారో ప్రజలందరు తెలుసుకొని కాంగ్రెస్ ను గెలిపించారాని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కీ పార్టీ టికెట్ ఇచ్చి లక్ష మెజార్టీ తెస్తానన్న అన్నహరీష్ రావు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు.

మధును గెలిపిస్తే నిధులు వస్తాయి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ ఆడ లేదు ఇడా లేదు కాబట్టి మనసున్న మధు ను గెలిపించాలన్నారు.ధర్మానికి ఆ ధర్మానికి యుద్ధం జరుగుతున్న సమయం ఆలోచించండి సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగాలని ఆశిస్తూ ప్రజలు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించండి అని కోరారు.అత్యధి కంగా ఓట్లేసి గెలిపించాలి ఉద్యమం లో టెంట్ వేసి పోరాటం చేసిన గడ్డ కొల్చారం అని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గుర్తు చేశారు.సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చింది కనుక కాంగ్రెస్ ను ఆశీర్వదించారు. 5 ఏళ్ళు తప్పకుండ ఉంటది సీఎం 2 లక్షలు రుణమాఫీ ఆగస్టు 15 లోగా అమలు అయి తీరు తుందన్నారు. బిసి బిడ్డ గెలిస్తే మరో సారి అవకాశం ఉంటదని తెలిపారు.ప్రజలలో మార్పు వచ్చింది కాబట్టి మధు గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు.బడుగు



బలహీన వర్గాల అభ్యర్థి మధు ను గెలిపిస్తే కేంద్రం నిధులు తీసుకురాగలుగు తాడని ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. సోయి తప్పిన హరీష్ తెలుసు కో కాలన్ని బట్టి వర్షాలు వస్తాయి.అభ్యర్థులు దొరకక కల్వకుంట్ల కుటుంబం కు దోచిపెట్టడానికి సహకరించిన వ్యక్తి కేసీఆర్ కాళ్ళు మొక్కిన కలెక్టర్ కు ఎంపీ సిటు ఇచ్చింద్రు సిగ్గులేకుండా ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ రావడం వల్ల పథకాల అమలుకు ఆటంకం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చిండు అంటే అగ్ని కనుక ఇచ్చినట్టే నని అన్నారు. గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందో రాదో అనే ఆపణమ్మకతో తనకు ఓట్లు వేయలేదని అన్నారు.కార్నర్ మీటింగ్ లో నాయకులు రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, ఎంపీటీసీ కృష్ణ గౌడ్, హన్సి భాయ్, దేవన్న గారి శేఖర్, మహేశ్వర్ రెడ్డి,మన్నే శ్రీనివాస్,గజినీ వెంకట్ గౌడ్,మురళీధర్, అనిల్, మధుసూదన్ రెడ్డి, కిష్టయ్య, ఉపేందర్, బాలరాజు,అక్రమ్,గోవర్ధన్, ప్రశాంత్, రవీందర్ గౌడ్, దుర్గేష్,తదితర నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# కారు' దిగి... స్వంత గూటికి...'పూలపల్లి'

**మౌలాలి, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):** మౌలాలి డివిజన్ కు చెందిన సీని యర్ నేత పూలపల్లి జగధీశ్ యాదవ్ 'బీఆర్ ఎస్' పార్టీకి రాజీనామా చేసి, బీజేపిలో చేరడంతో పార్టీ శ్రేణులలో నూతనో త్సాహం వెల్లి విరుస్తుంద ని మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు అన్నా రు. గురువారం మౌలాలి డివిజన్ కార్పోరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్,పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షు డు ఆర్ కె శ్రీనివాస్ లతో జగధీశ్ యాదవ్ మర్యాద పూర్వకంగా రాంచందర్ రావును కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో పలు మార్లు బిజెపి మౌలాలి డివిజన్ అధ్యక్షు డుగా క్రియాశీలకంగా పని చేసిన సీనియర్ నాయకు డు పూలపల్లి జగధీశ్ యాదవ్,'కారు' దిగి ఆయ న అనుచరులతో తిరిగి, తన స్వంత పార్టీలోకి రావడం సంతోషకరం, శుభప్రదమన్నారు. బీజేపీ లోనే అన్ని వర్గాలకు సముచిత స్థానం లభి స్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అందరూ కలిసి మెలిసి పని చేసి, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిం చుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ సీనియ ర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, గోలి మధుసూదన్ రెడ్డి ,కిరణ్ యాదవ్, మౌలాలి ప్రచార కమిటీ అధ్యక్షుడు లింగా రావు, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## మల్కాజిగిరి లో కాంగ్రెస్ గెలుపు ఖాయం : నయూమ్ ఖాన్

మల్కాజిగిరి, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):
మల్కాజిగిరి పార్లమెంటు నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుని,మల్కాజిగిరి నుంచి తొలిసారిగా మహి ళ అభ్యర్థిని పార్లమెంట్ కు పంపించి చరిత్ర సృష్టి స్తామని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్ మెంట్ మల్కాజిగిరి నియోజక వర్గం ఎన్నికల పరిశీలకు డు ఎంజీకె నయూమ్ ఖాన్ అన్నారు. గురువా రం ఆయన మల్కాజిగిరి లోని వివిధ కాలనీలలో కాంగ్రెస్ ఎంపీ



అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూ సి, ప్రతి ఒక్కరూ ఈ ఎన్ని కల్లో 'చేతి' గుర్తుకు ఓటు వేసి , మల్కాజిగిరిలో కాంగ్రెస్ ను గెలిపించాల ని ఆయన కోరారు. మల్కాజిగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా అన్నారు.బిజేపి, బిఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలుపును ఆప లేరన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాల పట్ల ప్రజలు సాను కూలంగా ఉన్నారని తెలి పారు.మహిళలు,యువకులతో పాటు అన్ని వర్గా ల ప్రజల ఆదరణ కాంగ్రెస్ పార్టీకి ఉ ందన్నారు. ఎన్ని కల ప్రచారంలో వస్తున్న ప్రజా ఆదరణే కాంగ్రెస్ అభ్యర్థిని సునీత మహేం దర్ రెడ్డి విజయానికి సంకేతమని ఆయన తెలి పారు. ప్రజల పక్షాన నిల బడిన పార్టీగా కాంగ్రెస్ ఘన విజయం సాధించి కేంద్రంలో అధికారంలోకి తప్పని సరిగా వస్తుందని నయూమ్ ఖాన్ ఆశాభా వం వ్యక్తం చేశారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

రాయపోల్: ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):
రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేసి ప్రాణ సంజీవనిగా నిలుద్దామని బ్యాగరి శివ కుమార్ అన్నారు. లక్ష్మక్క పల్లి ఆర్వీఎంహా ఆస్పత్రిలో ఎ పాజిటివ్ రక్తంహా అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి శివకుమార్హా రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరేహా అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తేహా



రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. దౌల్తాబాద్ మండలం సూరం పల్లి గ్రామానికి చెందిన అల్లిమల్లి నర్సింలు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగ శాస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలనహా ఎలాంటి అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి మ-ుఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు.

# 15 రోజులు 'కాంగ్రెస్' గెలుపు కోసం పని చేయండి: సునీత మహేందర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):
ఈ 15 రోజులు కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పని చేయండి.., 5 ఏండ్లు అందుబాటులో ఉండి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కి కృషి



చేస్తానని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరిఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె గురువా రం మల్కాజిగిరి ఆనంద్ బాగ్ లోని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న ఆరు గ్యారెంటీ పథ కాలను ప్రజలకు వివరిం చి, ఓట్లు అభ్యర్థించాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త ఇంటింటికి వెళ్లి, ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసేలా అవగాహన కల్పి స్తూ ఎన్నికల ప్రచారం చేపట్టాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వస్తేనే పేదలకు మేలు జరుగు తుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికా రంలో ఉంటేనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గం అభివృద్ధి సాధించా లంటే ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గెలవాల్సిందేన న్నారు. అనంతరం ఆనం ద్ బాగ్ లో ఆమె ఇంటిం



టి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు.ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్,గుండా నిరంజన్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్,సి ఎల్ యాదగిరి, నాగేందర్ గౌడ్,కొండగౌడ్,జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, డివిజన్ అధ్యక్షులు జీడీ సంపత్ గౌడ్,వైనాల ప్రవీణ్,ఉమేష్ సింగ్, పోతుల వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సంతోష్ రాందాస్, సత్య మూర్తి, సనాది శంకర్, కన్నెమల నాగరాజు, సంజయ్,ఫారూక్, ఫరీద్, ఎం.సత్యనారాయణ,ఎల్లం ,ఇషాక్, మంద భాస్క ర్, మొహముదా బేగం, అలీజాన్, మజర్, ఉస్మా న్, సందీప్ గౌడ్,షకీల్, చందు,శారదా, పుష్ప లత, కనకలక్ష్మి, సుజాత, సురేష్ సింగ్, యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్,అశోక్ కుమార్, కన్నా,సాయి తదితరులు పాల్గొన్నారు

# 'రాగిడి లక్ష్మారెడ్డి' గెలుపు కోసం 'బీఆర్ఎస్' నాయకుల ప్రచారం

**మౌలాలి, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వినాయక్ నగర్ , మౌలాలి డివిజన్ లలో బీఆర్ ఎస్ ఆదేశాలు మేరకు మౌలాలి లో బీఆర్ ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు.ఈ





శ్రేణులు ఇంటి ఇంటి ప్రచారం నిర్వ హించారు. మే 13 వ తేదీన జరగబోయే ఎన్ని కల్లో 'కారు' గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాలను పంపి ణీ చేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయక త్వంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల ను నాయకులు వివరిం చారు. ఈ కార్యక్రమంలోబీఆర్ ఎస్ మల్కాజిగిరినియోజకవర్గ ఇన్ ఛార్జీ బద్ధం పరశురాం రెడ్డి, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, జేఏసీవెంకన్న,వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్య కర్తలు పాల్గొన్నారు

**మౌలాలి లో...**

'రాగిడి' గెలుపు మల్కాజిగిరి అభివృద్ధి కి మలుపు అని బీఆర్ ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య అన్నారు. గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారు లు,సీనియర్ నాయకులు భాగ్యానంద్ రావు, మహ్మ ద్ ఉస్మాన్ తదితరులతో కలిసి ఆయన మాట్లాడు తూ..వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అంటూ మాయ మాటలతో గద్దె నెక్కిన కాంగ్రెస్, అధికారం లోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లో ఘోరంగా విఫలమైం దని విమర్శించారు. తెలం గాణ ప్రభుత్వం హాయం లో 'కేసీఆర్' పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపా రు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే పేదలకు శ్రీ రామ రక్ష అన్నారు. మల్కాజి గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి ని గెలిపించుకుంటేనే మల్కాజిగిరి ప్రజల సాధక బాధలపై ఆయన పార్ల మెంట్ లో గళం వినిపి స్తారన్నారు. బీఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుంటే, ఒక ప్రశ్నించే ప్రజాగొంతుక ఉంటుందన్నారు. మల్కాజిగిరి సమగ్రాభి వృద్ధి,ప్రజల సంక్షేమం కోసం 'రాగిడి' ని గెలిపిం చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు, నవా బ్, తదితరులు పాల్గొన్నా రు.

# జిల్లాలో పోలీసుల వాహనాల విస్తృత తనిఖీలు

-తనిఖీలలో రూ.3,07,500లు స్వాధీనం

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ.రక్షితమూర్తి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాల తనిఖీలు నిర్వహించగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.59,000లు,మదనాపురం పోలీస్ స్టేషన్ దగ్గర రూ.1,30,000లు,పెద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.66,000లు,గోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.52,500లు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేశారు.జిల్లాలో మొత్తం రూ.3,07,500లు,90 లీటర్ల మద్యం పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని,నగదు,మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని,మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు.లేని యెడల నగదు,ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.





# రశ్మిక బిజీ బిజీ

స్టార్ హీరోయిన్ రశ్మిక మందన్న టాలీవుడ్ లో బిజీ బిజీగా గడుపుతోంది. ఆమె చేతిలో ప్రస్తుతం మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వీటి షూటింగ్ లతో వేర్వేరు సిటీస్ మధ్య చక్కర్లు కొడుతోందీ కన్నడ బ్యూటీ. రశ్మిక మందన్న పుష్ప 2తో పాటు ధనుష్ సరసన నటిస్తున్న కుబేర షూటింగ్స్ చేస్తోంది. వీటితో పాటు తాను ప్రధాన పాత్రలో నటిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ చిత్రీకరణలోనూ పాల్గొంటోంది. రీసెంట్ గా కుబేర కొత్త షెడ్యూల్ లో జాయిన్ అయ్యింది రశ్మిక. ముంబైలో ఈ కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది. తను ఇప్పుడు చేస్తున్నవన్నీ భారీ ప్రాజెక్ట్స్ కాబట్టి రశ్మిక బ్రేక్ లేకుండా వర్క్ చేస్తోంది. పుష్ప 2లో మరోసారి శ్రీవల్లిగా ఆమె ప్రేక్షకుల్ని అలరించనుంది. శేఖర్ కమ్ముల డైరెక్ట్ చేస్తున్న కుబేరలో రశ్మిక మందన్న క్యారెక్టర్ పర్ ఫార్మెన్స్ ఓరియెంటెడ్ గా ఉండనుంది. ఈ మూడు సినిమాలు ప్రత్యేకమైనవి కాబట్టి నటిగా రశ్మికకు మరింత గుర్తింపు తీసుకురానున్నాయి.



## "పుష్ప 2" మరో సర్ ప్రైజ్ కు రెడీ

పుష్ప 2 సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ సాంగ్ ప్రోమో నిన్ననే రిలీజ్ చేశారు. పుష్ప పుష్ప అంటూ సాగే ఈ సాంగ్ ప్రోమోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ ఫుల్ లిరికల్ సాంగ్ ను మే 1న రిలీజ్ చేయబోతున్నారు. ఇంతలోనే మరో సర్ ప్రైజ్ ఇస్తున్నామంటూ మేకర్స్ ప్రకటించారు. నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తాజా ట్వీట్ లో మే 1న పుష్ప ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ కు ముందే మరో సెన్సేషనల్ సర్ ప్రైజ్ ఇవ్వబోతున్నాం. అని పేర్కొంది. అల్లు అర్జున్ పుష్ప క్యారెక్టరైజేషన్ మీద డిజైన్ చేసిన స్పెషల్ ప్రోమోను మేకర్స్ రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. మే 1వ తేదీ అంటే మరో ఐదారు రోజుల టైమ్ ఉండగా ఈ గ్యాప్ లో కొత్త అప్డేట్ కు రెడీ అవడం సర్ ప్రైజింగానే ఉంది. అల్లు అర్జున్, రశ్మిక మందన్న జంటగా దర్శకుడు సుకుమార్ రూపొందిస్తున్న పుష్ప 2 సినిమా ఈ ఏడాది టాలీవుడ్ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కానుంది. ఆగస్టు 15న ఈ సినిమా రిలీజ్ కు సిద్ధమవుతోంది.

## మహేశ్ బిజినెస్ మేన్

స్టార్ హీరో మహేష్ బాబులో మంచి నటుడే కాదు బిజినెస్ మేన్ కూడా ఉన్నాడు. సినిమా షూటింగ్స్ తో పాటు మిగతా హీరోలు చేయలేనన్ని యాడ్స్ చేస్తుంటారు మహేశ్. ఇటీవల సినిమా మల్టీప్లెక్స్ బిజినెస్ లోకి వచ్చిన మహేశ్ ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబీ మల్టీప్లెక్స్ ప్రారంభించారు. హైదరాబాద్ లో ఏఎంబీ మల్టీప్లెక్స్ బిజినెస్ సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. దీంతో ఇతర రాష్ట్రాలకు ఏఎంబీని విస్తరిస్తున్నారు. తాజాగా కర్నాటకలోని సిలికాన్ వ్యాలీలో ఏఎంబీ మల్టీప్లెక్స్ కు ప్రారంభోత్సవం జరిపారు. ఆంధ్రప్రదేశ్ లోనూ ఏఎంబీలు ప్రారంభించబోతున్నారు. ఈ థియేటర్ బిజినెస్ లో హీరో వెంకటేష్ తో కలిసి మహేశ్ పనిచేయబోతున్నారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సుదర్శన్ థియేటర్ ను ఏఎంబీ విక్టరీ అనే పేరుతో వెంకటేష్, మహేశ్ కలిసి స్టార్ట్ చేస్తారట. ఆయన టీమ్ సహకారంతో ఇవన్నీ చేస్తున్నారు మహేశ్ బాబు. మరోవైపు రాజమౌళి దర్శకత్వంలో తన కొత్త సినిమా షూటింగ్ సన్నాహాల్లో ఉన్నారు మహేశ్.



## సుహాస్ టైమ్ బాగుంది

డిఫరెంట్ మూవీస్ చేస్తూ పేరు తెచ్చుకుంటున్నాడు యంగ్ హీరో సుహాస్. దీంతో ఆయన రేంజ్ కూడా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఆయన కొత్త సినిమా ప్రసన్నవదనం మే 3న రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమాను తెలుగులో మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తుండగా..కన్నడలో హొంబలే ఫిలింస్ రిలీజ్ చేస్తోంది. కేజీఎఫ్, సలార్ వంటి భారీ చిత్రాల నిర్మాణ సంస్థగా ఉన్న హొంబలే ఫిలింస్ సుహాస్ సినిమాను రిలీజ్ చేయడం అంటే ఆ సినిమాకు ఎంతో అడ్వాంటేజ్ అనుకోవచ్చు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ప్రసన్న వదనం సినిమాను తెరకెక్కించారు దర్శకుడు అర్జున్. ఈ చిత్రాన్ని మణికంఠ, టి ఆర్ ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. పాయల్ రాధాకృష్ణ, రాశి సింగ్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఇట్రెస్టిం గ్ గా ఉండి మూవీ మీద ఆసక్తిని పెంచుతోంది. మనుషుల ముఖాలను మాత్రం మర్చిపోయే ఫేస్ బ్లైండ్ నెస్ అనే కాన్సెప్ట్ తో ప్రసన్న వదనం సినిమా రూపొందింది.




## కాజల్ "సత్యభామ" నుంచి కళ్లారా చూసాలే..' పాట రిలీజ్

కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. "సత్యభామ" సినిమా మే 17వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఇవాళ "సత్యభామ" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'కళ్లారా చూసాలే..' పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను బ్యూటిఫుల్ మెలొడీగా మ్యూజిక్ డైరెక్టర్ శ్రీచరణ్ పాకాల కంపోజ్ చేశారు. రాంబాబు గోసాల లిరిక్స్ అందించగా..క్వీన్ ఆఫ్ మెలొడీ శ్రేయా ఘోషల్ పాడారు.



## ఓటీటీలోకి వచ్చేసిన గోపీచంద్ "భీమా"

మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకునే హీరో గోపీచంద్. ఈ జానర్ లో ఆయన చేసిన లేటెస్ట్ మూవీ "భీమా". గత నెల 8న మహా శివరాత్రి సందర్భంగా థియేటర్స్ లోకి వచ్చిన ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతోంది. మాస్ యాక్షన్ సినిమాలు ఇష్టపడే మూవీ లవర్స్ ను "భీమా" ఎంటర్ టైన్ చేయనుంది. "భీమా" సినిమాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ లో నిర్మాత కెకె రాధా మోహన్ నిర్మించారు. దర్శకుడు ఎ హర్ష రూపొందించారు. ప్రియ భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయి-న్స్ గా నటించారు. థియేటర్స్ లో మాస్ ఆడియెన్స్ ఆకట్టుకున్న "భీమా" సినిమాకు ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వస్తుందని మూవీ టీమ్ ఆశిస్తున్నారు.



## తమన్నాపై పోలీస్ కేసు

ఓ యాడ్ కోసం ప్రచారం చేసినందుకు కేసులో ఇరుక్కుంది హీరోయిన్ తమన్నా. గతేడాది ఐపీఎల్ మ్యాచ్ లను ఫెయిర్ ప్లే యాప్ లో చూడాలంటూ సంజయ్ దత్ లాంటి ఇతర స్టార్స్ తో తమన్నా ప్రచారం చేసింది. ఐపీఎల్ మ్యాచ్ ల ప్రసార హక్కులు కలిగి ఉన్న వయోకామ్ సంస్థ మహారాష్ట్ర సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేసింది. దీంతో తమన్నాకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 29న విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. మహదేవ్ బెట్టింగ్ సంస్థ ఈ ఫెయిర్ ప్లే యాప్ ను నిర్వహిస్తోంది. మనీ లాండరింగ్ చేసిందంటూ ఈ సంస్థపై ఇప్పటికే ఈడీ కేసులు నమోదు అయ్యాయి. గతంలోనూ పలువురు సెలబ్రిటీలు యాడ్స్ చేయడంలో ముందూ వెనక చూసుకోక చిక్కుల్లో పడ్డారు.



### ఓటు నమోదు దరఖాస్తుల

# విచారణ ప్రక్రియ వేగంగా పూర్తిచేయాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 25.** ఓటు నమోదు దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ లో మండల స్థాయి అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితాలో తప్పులు లేకుండా రూపొందించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటేసేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ బృందాలను నియమించినట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వేసవికాలం ఉన్నందున టెంటు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా చూడవలసిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందని తెలిపారు. ఓటింగ్ లైన్ల వద్ద నీడ వసతి కల్పించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పూర్తయిందని చెప్పారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని తెలిపారు. ఈనెల 26 న ఎన్నికల సిబ్బంది రెండవ దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈనెల 29న ఈవీఎంల రెండవ దశ రాండమైజేషన్ చేస్తామని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగుల కోసం రవాణా సదుపాయం కల్పించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఏవో మసుర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు జ్యోతి, సరళ, ఉమలత, స్వప్న, ఇందిరా ప్రియదర్శిని, అనిల్ కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత: ఎస్సై చిందం గణేష్



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 25 ఏప్రిల్ ( ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన చింపల్ల బుచ్చవ్వ, దోమకొండ మండల కేంద్రానికి చెందిన బద్దం దుర్గా రెడ్డిల సెల్ ఫోన్ లను రికవరీ చేసి గురువారం బాధితులకు అందజేసినట్లు ఎస్సై చిందం గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ: ఈనెల రెండో తేదీన సెల్ ఫోన్ పోయినట్లు బాధితురాలు బుచ్చవ్వ, ఈనెల 23వ తేదీన సెల్ ఫోన్ పోయినట్టు దుర్గారెడ్డి ఫిర్యాదు చేయగా వారి ఫోన్లను రికవరీ చేసి వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

### డీసీఎంఎస్ నూతన

# చైర్మన్ ఏదుల ఇంద్రసేనారెడ్డికి సన్మానం

### – జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా దోమకొండ, 25 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్‌గా ఏదుల ఇంద్రసేనారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం దోమకొండ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ డీసీఎంఎస్ చైర్మన్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిబిపేట్ మండల అధ్యక్షుడు సుతార్ రమేష్, జనగామ తాజా మాజీ సర్పంచ్ పాతరాజు, శివరాం మందిరం చైర్మన్ రాజు, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, నాయకులు కదిరి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చాముండేశ్వరి దేవి దేవాలయంలో

# అంగరంగ వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం





**కామారెడ్డి జిల్లా దోమకొండ, 25 ఏప్రిల్ ( ప్రజా జ్యోతి) .** దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాజగోపుర శిఖర ప్రతిష్టాపన ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం వేద బ్రాహ్మణులు భావి కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో, ఆలయ ప్రధాన అర్చకులు బావి శరత్ చంద్ర శర్మ, బృందం చే వేదమంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా అష్టోత్తర 108 కలశ మహా అభిషేకం ఘనంగా నిర్వహించారు. మహా మంగళ నీరాజనం , మంత్రపుష్పం, అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాలకుర్తి శేఖర్, ధర్మకర్తలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహిళా సమైక్య సంఘాలకు ఓటు అవగాహన సదస్సు

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25** ప్రజాస్వామ్య ప్రతిష్టతకు ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటువేసేలా అవగాహన కలిగించవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మహిళా సమాఖ్య సంఘ సభ్యులకు సూచించారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం స్వీప్ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య సభ్యులతో మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో సరాసరి 80 శాతం ఓటు నమోదు కాగా పట్టణ ప్రాంతాలలో కేవలం 60 శాతం మాత్రమే నమోదవుతున్నదని అన్నారు. వంద శాతం ఓటింగ్ నమోదయితే ఫలితాలను ప్రభావితం చేస్తాయని, కాబట్టి పట్టణంలోని 1547 మహిళా సమాఖ్య సంఘాలు 16 వేల మంది సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కలిగించి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా చైతన్యం తేవాలన్నారు. ఐదేండ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలలో సరైన అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా దేశాభివృద్ధికి బాటలు వేసినవారవుతామని అన్నారు. ప్రతి అభ్యర్థి వివరాలను భారత ఎన్నికల సంఘం పారదర్శకంగా తమ వెబ్ సైట్ లు పొందుపరుస్తుదని , ఓటర్లు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు. మే 13 హాలిడే కాదని ,ఓటు హక్కు వినియోగించుకొనుటకు ప్రభుత్వం కల్పించే వెసులుబాటని, ఇది ప్రతి ఒక్కరు గమనించి బద్ధకం వీడి ఓటు వేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని, కానీ మిమ్మల్ని కోరేది ఒక్కటే రాజ్యాంగం కల్పించినఓటు హక్కును తమ నైతిక బాధ్యత గా వినియోగించుకొని వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఎలాంటి ప్రలోభాలకు లోగాక నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వెంకటేష్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ సుజాత, పట్టాన మహిళా సమాఖ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభావంగా అంగన్వాడీ కేంద్రాలల్లో వార్షికోత్సవ వేడుకలు



**సిర్గాపూర్ ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలల్లో గురువారం నాడు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు. చిన్నారుల ఆట పాటలు, వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పార్వతి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలు ఎంతో మేధాశక్తి ఉంటుందని బాల్య వయసులోనే ప్రాథమిక విద్యను అభ్యసించినట్లయితే ఉన్నత విద్యను అభ్యసించడంలో ఎక్కువ ప్రాధాన్యత కలిగి ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని, అంగన్వాడి కేంద్రాలలో మానసికంగా శారీరకంగా ఎదగడానికి పిల్లలకు పౌష్టికాహారం అందిస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ 1,2,4 అంగన్వాడీ కేంద్రాలల్లో ప్రీ వార్షికోత్సవ వేడుకలు జరిపారు. అలాగే అంగన్వాడీ పిల్లలకు ప్రోగ్రెస్ కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతి, పుష్ప, శాంతమ్మ, అంగన్వాడీ టీచర్లు, అయమ్మలు, చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

### – జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25** ఓటు నమోదు దరఖాస్తుల విచారణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ లో మండల స్థాయి అధికారులతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితాలో తప్పులు లేకుండా రూపొందించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓటేసేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ బృందాలను నియమించినట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద వేసవికాలం ఉన్నందున టెంటు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా చూడవలసిన బాధ్యత ఎన్నికల అధికారులపై ఉందని తెలిపారు. ఓటింగ్ లైన్ల వద్ద నీడ వసతి కల్పించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోవడానికి గడువు పూర్తయిందని చెప్పారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని తెలిపారు. ఈనెల 26 న ఎన్నికల సిబ్బంది రెండవ దశ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈనెల 29న ఈవీఎంల రెండవ దశ రాండమైజేషన్ చేస్తామని తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగుల కోసం రవాణా సదుపాయం కల్పించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, ఏవో మసుర్ అహ్మద్, ఎన్నికల విభాగం అధికారులు జ్యోతి, సరళ, ఉమలత, స్వప్న, ఇందిరా ప్రియదర్శిని, అనిల్ కుమార్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి

### – బిజెపి మూడోసారి అధికారంలోకి రావడం ఖాయం.. మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు కోసం గ్రామాలలో పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ బిజెపి గెలుపు కోసం కష్టపడాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు విజయపాల్ రెడ్డి అన్నారు... గురువారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. ప్రతి గ్రామంలో పోలింగ్ స్థాయి బూత్ అధ్యక్షులు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడంతోపాటు . మూడోసారి కూడా బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు.. కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్.. మాజీ సర్పంచులు నాయకులు సూర్య ప్రకాష్ అశోక్ వడిత సుభాష్.. శ్రావణ్ కుమార్ .. మంగళ కృష్ణ.. బాబు రాథోడ్ సురేందర్ రెడ్డి శ్రీహరి. జాడురాజు లక్ష్మణ్ సురేష్ విజయ్ నారాయణ బుగుడాల కృష్ణ .. ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

### నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

### నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** ప్రజలను మోసం పూరిత హామీలతో మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలను అన్ని విధాలుగా మోసం చేస్తూ పాలన కొనసాగిస్తుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట్ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హాజరై మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నారాయ-ణఖేడ్ ప్రాంత ప్రజలకు బసవేశ్వర సంగమేశ్వర లిఫ్ట్ ద్వారా అందించేందుకు కృషి చేస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దానిని రద్దు చేసింది. పెద్ద శంకరంపేట్ మండలానికి కాళేశ్వరం 19 ప్యాకేజీ ద్వారా తాగు సాగునీరు అందించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తే దానిని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాట తప్పడున్నారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఒక ఫ్రీ బస్సు తప్ప ఆరు గ్యారెంటీలలో వికలాంగులకు 6000 ..వృద్ధులకు 4000.. మహిళలకు 2500 ..రైతులకు పంట సహాయం కింద 15000 వేల రూపాయలు గ్యాస్ 500 ఇస్తానని హామీలను నెరవేర్చలేదని రైతులకు రుణమాఫీ 200000 లక్షల రూపాయలు హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు.. బి ఆర్ యస్ తరఫున పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపించి ఢిల్లీకి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయరామరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేష్ గౌడ్ శంకర్ గౌడ్ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**అల్లాదుర్గం ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలసిన బేతాళ స్వామి దేవాలయ%శీ% జాతర ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఈ ఉత్సవాల్లో భాగంగా గురువారం రెండవ రోజు పోచమ్మ దేవతకు బోనాలు అందంగా అలంకరించి ఆటపాటలతో భాజా భజన్త్రీయుల నడుమ పురవీధుల గుండా ఊరేగింపుతో పోచమ్మ దేవాలయానికి చేరుకొని ఐదు ప్రదక్షిణాలు చేసి బోనాలను సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలించిన మెదక్ డిఎస్పి



**అల్లాదుర్గం ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ఈనెల 30 న జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను మెదక్ డిఎస్పి రాజేష్ పరిశీలించారు. సభ జరిగే ప్రదేశాన్ని, గురువారం సందర్శించారు. సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం స్థలాలు పరిశీలించారు. దేశ ప్రధాని పాల్గొనే సభలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, బిజెపి నాయకులు బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## విశాల్ జనసభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ బిబీ పాటిల్

**అల్లాదుర్గం ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ఈనెల 30న జరగబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొని విశాల్ జనసభ ఏర్పాట్లను జహీరాబాద్ బిబీ పాటిల్ గురువారం పర్యవేక్షించారు. అల్లాదుర్గం జాతీయ రహదారి ఐబి ప్రక్కన నిర్వహించే సభ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు పరిశీలించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సభ విజయవంతం చేసేందుకు కార్యచరణ ప్రారంభించారు. సభ విజయవంతం అయ్యేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మం తదితరులున్నారు.

## సింగర్ బొగుడ తండా శ్రీను హత్యకేసులో 12 మందికి రిమాండ్

**సిర్గాపూర్ ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సింగర్ బొగుడ తాండలో కొన్ని రోజుల క్రితం జరిగిన మర్డర్ కేసులో సింగార్ బోగుడ తండాకు చెందిన 12 మంది నేరస్తులను ఎస్సై మహిపాల్ రెడ్డి సెక్షన్ల కింద 34/2024 యూ/ఎస్ 147,148,302,324,504 ఆర్/డబ్ల్యూ 149 సెక్షన్ల కింద కేసు నమోదు కింద అరెస్ట్ చేసి కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పర్చగా నేరస్థులను జడ్జీ రిమాండ్ చేసి 14 రోజులు జైలుకు పంపించనైనదని సీఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే



**ఝరాసంగం, ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )** మండలంలోని కృష్ణపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా శాసనసభ్యులు కొనింటి మణిక్ రావు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం అధ్యక్షతన ముమ్మర ప్రచారం చేసి అనంతరం మండల నాయకులు, కార్యకర్తలను, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, ప్రభు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి, కిషన్, కలిసి పార్టీ శ్రేణులను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మణిక్ రావు మాట్లాడుతూ ఉద్యమ కారుడైన ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపిస్తే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని, వృద్ధులు, వితంతువుల కోసం ఆసరా పెన్షన్ అమలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దీనిని విస్మరిస్తుందని మండిపడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ విజయం కోసం ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ అమర్జీత్, పార్టీ ప్రెసిడెంట్ మూసాపటేల్, సంగన్న, రామప్ప, అసిఫ్ పటేల్, రవి, రఘుపతి, మహబై, ఇస్మాయిల్, నర్సప్ప, గాఫుర్ ,మైను పటేల్, తదితరులు పాల్గొన్నారు.

### బీసీ బిడ్డలు ఆశీర్వదించండి

# మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాలి

– ఎన్నికల ప్రచారంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్





**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 25** ఏళ్ల నాటి తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర సాధన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఏ అని సోనియా గాంధీ తెలంగాణ తల్లి అని నాడు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకుంటే కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ ఎక్కడికి వెళ్లేవారని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముది రాజు ప్రశ్నించారు గురువారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కౌడిపల్లి మండలంలో ఆయన నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసిని రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు కంచనపల్లి పాంపల్లి ,ధర్మసాగర్ మీదుగా కౌడిపల్లికి చేరుకుంది . రోడ్ షోలో నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను ఘనత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వకుంటే కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ నేడు ఎక్కడ ఉండే వాళ్ళని ఎద్దేవా చేశారు చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా ఉందన్నారు అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను పూర్తిచేసుకుని ఆగస్టు 15 కల్లా రెండు లక్షల రుణమాఫీతో మాట నిలబెట్టుకుంటుందన్నారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రజలకు చేసింది ఏమీ లేదని గెలిస్తే ట్రస్ట్ పెడతానని పేదలను చదివిస్తానని ప్రచారం చేస్తున్నాడని కలెక్టర్గా ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు సేవ గుర్తుకు రాలేదని దుయ్యబట్టారు ఎలాంటి పదవులు లేకుండానే ఎన్నో ప్రజాసేవలు చేశానని గుర్తు చేశారు ప్రజలు అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాల వారిగా గుడ్ మార్నింగ్ నర్సాపూర్ పేరిట ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తారని తెలిపారు తాను ముదిరాజు బిడ్డనే కానీ అన్ని వర్గాలను కలుపుకుపోయే బీసీ బిడ్డలని గుర్తు చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ గడ్డకు చరిత్ర ఉందని నీళ్ల మధు భారీ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని నీళ్ల మదును భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ యువనేతకు ఎంపీ టికెట్ భువన అరేయ్ కట్టడంతో అభివృద్ధిలో మెదక్ దూసుకుపోతుందని బీసీ బిడ్డలంతా ఏకమై అగ్రవర్ణాల మద్దతుతో భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు . ఈ సందర్భంగా మండల పరిధిలోని సదాశివ పల్లి పాంపల్లి గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు బోయిని వీరయ్య ,పాంద్ర నర్సింగరావు ,పిఎసిఎస్ డైరెక్టర్ గాదే రాయగిరి ,పాం కిష్టయ్యతో సహా 150 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి పార్టీ కండువా కప్పి నీల మధు పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి, చిలుమూల, నర్సింహారెడ్డి , బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి చిలుముల చిన్నంరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రఘు పటేల్ చంద్రం దుర్గా గౌడ్ నాయకులు ప్రవీణ్ రెడ్డి నరహరి కుర్మా షేకులు, పామ్ శేఖర్ మాజీ సర్పంచులు వివిధ గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అబద్దాల కాంగ్రెస్ ఆటకట్టించి కేసీఆర్‌కి అండగా నిలవాలి

– ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

– ఘనపూర్ ఎంపీపీ కృష్ణ నాయక్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా ఘనపూర్ ఫీర్ ఖాన్ చెరువులో పని చేస్తున్న ఉపాధి హామి కూలీలను గురువారం కలసి ప్రవీణ్ కుమార్ కి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ శ్రేణులు అభ్యర్థించారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆ హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుక ప్రవీణ్ కుమార్ నీ గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మభ్యపెట్టి మాతో ఓట్లు వేయించుకున్నాడని మా తప్పు తెలుసుకున్నామని మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరుకున్నారు. నిరంజన్ రెడ్డి హయంలో మా మండలంలోని చెరువులు కుంటలు బావులు బోర్లు నిండుగా ఉండి పంటలు పుష్కలంగా పండినాయని రైతు రాజులాగా బ్రతికామని నేడు పనులు లేక ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నామని వారు బీఆర్ఎస్ నాయకులతో వారి గోడు వెళ్లబోసుకున్నారు. కెసిఆర్ ఆశీర్వదించిన ప్రవీణ్ కుమార్ కు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి కృష్ణ నాయక్, మండల సమన్వయ కర్త నందిమల్ల అశోక్, పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, జెడ్పిటిసి సామ్య నాయక్, చిన్న ఆంజనేయులు గౌడ్, వెంకటేష్, బుచ్చిబాబు గౌడ్, మహేష్, చింతల శేఖర్, చిన్న చెన్నయ్య, కురుమయ్యా, శంకర్ మన్నెం తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తిలో ఘనంగా ప్రపంచ

# మలేరియా నివారణ దినోత్సవం ప్రారంభించిన డిఎంహెచ్వో



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవ%శీ% పురస్కరించుకొని జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనాపిలిష్ ఆడా దోమ కుట్టుట వలన మలేరియా జ్వరం వస్తుందనీ దోమలలో 4 రకాలు ఉంటాయని తెలిపారు. అనాపిలిస్ దోమ నుండి మలేరియా జ్వరం, క్యూలెక్స్ దోమ నుండి భోదకాలు, మెదడు వాపు వ్యాధి, అడిస్ దోమ నుండి డెంగీ, చికెన్ గునియా, మన్సూనైడ్స్ దోమ నుండి బోదకాలు రోగాలు వస్తాయని అన్నారు. ముఖ్యంగా దోమలు మూతలు లేని, నీటి నిల్వలో మాత్రమే గ్రుడ్లు పెడతాయనీ అవి పెరిగి పెద్దగా అయ్యి ఇంటి లోపలికి ప్రవేశించి మనిషి రక్తం పీలుస్తాతాయనీ చెప్పారు. తద్వారా మలేరియా, డెంగీ చికెన్ గునియా మెదడు వాపు భోదకాల వ్యాధులు వస్తాయని, వ్యాధి గ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు వ్యాపిస్తాయని తెలిపారు. దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలనీ, పనికి రానీ పాత్రలు, పాత టైరులు, కోబ్బరి చిప్పలు, పగిలి పోయిన టోట్లు, పగిలి పోయిన బకెట్స్ ఇంటి పరిసరాలలో లేకుండా చూడాలనీ, దోమ తేరలు వాడడం అలవాటు చేసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలనీ, మలేరియా వ్యాధి గ్రాస్తులను గుర్తించడం, రక్త పరీక్ష ల ద్వారా నిర్ధారణ చేయడం, పూర్తి చికిత్స తగిన ఏర్పాటు లు చేయడం, ఏంటి లార్వా ఆపరేషన్స్ చేయడం, ఫాగ్గింగ్ చేయడం, మొదలగు జాగ్రతలు పాటించడం వలన మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏయంఓ కుమారస్వామి, సిహెచ్ఓ శ్రీనివాసజీ, మాస్ మీడియా అధికారి చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్స్ మధు, బాలస్వామి, ఎంపిహెచ్ఈఓ చంద్రయ్య, సూపర్వైజర్ మహేష్, హెల్త్ అసిస్టెంట్, నర్సింగ్ కళాశాల లెక్చరర్లు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆశాలు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

– అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

– సరైన పత్రాలు లేని 23 వాహనాలు స్వాధీనం – జిల్లా ఎస్పీ. రక్షిత మూర్తి




**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు అడిషనల్ ఎస్పీ. తేజావత్ అన్నారు. జిల్లా ఎస్పీ. రక్షిత మూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ. రామదాసు తేజావత్ గారి ఆద్వర్యంలో వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగాలగుట్ట ఏరియాలో గురువారం సాయంకాలం సమయంలో 40 పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా? అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 23 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు. అందులో 05 నంబర్ ప్లేట్ లేని వాహనాలు,18 ఎలాంటి పత్రాలు లేని వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మైనార్లకు వాహనాలు ఇవ్వవద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లవద్దని,మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని, డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చన్నారు. ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా,గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని అదేవిధంగా ఈ మధ్యలో వెక్ అప్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని అటువంటి ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్లు నమోదు అని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి. వెంకటేశ్వర రావు. సర్కిల్ ఇన్స్పెక్టర్. నాగ భూషణ రావు ,వనపర్తి సర్కిల్ ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# జిల్లాలో పోలీసుల వాహనాల విస్తృత తనిఖీలు

– తనిఖీలలో రూ. 3,07,500లు స్వాధీనం



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ. రక్షితమూర్తి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో వాహనాల తనిఖీలు నిర్వహించగా ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 59,000లు, మదనాపురం పోలీస్ స్టేషన్ దగ్గర రూ. 1,30,000లు, ఎద్దమందడి పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 66,000లు,గోపాల్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 52,500లు ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున సీజ్ చేశారు.జిల్లాలో మొత్తం రూ. 3,07,500లు,90 లీటర్ల మద్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని,నగదు,మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని,మోడల్ కోడ్ అమలులోకి వచ్చినందున ప్రజలు రూ. 50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు ఆధారాలను చూపాలని తెలిపారు.లేని యెడల నగదు,ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఎన్నికలను స్వేచ్ఛ మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తున్నదని తెలియజేశారు.

## రూ.2.75 లక్షలకు మామిడిపండ్ల

# వేలంపాట నిర్వహించిన అధికారులు



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఇతర కమిటీ సభ్యులతో కలిసి వికారాబాద్ జిల్లా లోని ఉద్యాన వన నర్సరీలో ఉన్న మామిడి చెట్ల ఫలసాయం బహిరంగ వేలం గురువారం నిర్వహించినట్లు ఉద్యాన వన శాఖ అధికారి సత్తార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి, కోఆర్డినేటర్ డాట్ సెంటర్ లక్ష్మణ్, వ్యవసాయ సహాయ సంచాలకుడు వినోద్ కుమార్ పాల్గొని బహిరంగ వేలం నిర్వహించారు. ఈ వేలం పాటలో బాబు అనే వ్యక్తి 2 లక్షల 75000 వేల రూపాయలు అధికంగా వేలం పాట పాడి మామిడి చెట్లకు ఫల సాయం 2023 – 24 సంవత్సరానికి గాను దక్కించుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి అర్చన , కమల, గఫూర్ స్నేహిత తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి,ఏప్రిల్25(ప్రజా జ్యోతి):** దేవాదాయశాఖ భూములను అన్యాక్రాంతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని ఛాంబర్లో ల్యాండ్ రెవెన్యూ కమిషనర్ ఆదేశాల మేరకు దేవదాయ శాఖ భూముల అన్యాక్రాంతంపై రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాదాయ శాఖకు సంబంధించి సర్వే నెంబర్ల వారీగా భూముల వివరాలను అందించాలన్నారు. భూముల వివరాలకు సంబంధించి ధరణి పోర్టల్లో గల వివరాలతో సరి చూడాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంత కాకుండా రెవెన్యూ , అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే భూములను పరిరక్షించాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శేఖర్, జిల్లా ఇన్స్పెక్టర్ మధుబాబు, తాండూర్, వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం డిఏఓలు మునీరుద్దీన్, గోవిందమ్మ, ఎం-సెక్షన్ సూపరింటెండెంట్ శివ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

# కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కె రాజేశ్వరమ్మ

**దోమ ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో క్రికెట్ లీగ్ 2024 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 4 ప్రారంభోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై కొబ్బరి కాయ కొట్టి ఇరు జట్ల సభ్యుల ముఖ పరిచయం అనంతరం టాస్ వేసి ప్రారంభించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కె రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో ఎంపిటిసి విజయ గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ లు తిరుపతయ్య, నర్సింలు, లింగయ్య, మణికంఠ, క్రీడాకారులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# వీరశైవ సమాజం నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



**కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్** వీరశైవ సమాజం కొడంగల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక గురువారం కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నిరంజన మఠం లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సభ్యులు రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారని వీరశైవ సమాజం సభ్యులు తెలిపారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ వీరశైవ సమాజం కోసం తమ శక్తి మేరకు పనిచేస్తామని వీరశైవ అభ్యున్నతి కోసం పాటుపడతామని తెలియజేశారు. వీరశైవ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక లో భాగంగా కొడంగల్ నిరంజన మఠం మఠాధిపతి శాశ్వత గౌరవ అధ్యక్షుడుగా శ్రీ జగద్గురువు సిద్ధిలింగ మహాస్వామి, గౌరవ అధ్యక్షుడుగా కొడంగల్ మండల ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్. వీరశైవ సమాజం నియోజకవర్గ అధ్యక్షుడు కొవ్వూరు విజయవర్ధన్. ఉపాధ్యక్షులుగా బర్ల శ్రీశైలం ఆవుటి సోమయ్య,.కుమార స్వామి , ప్రధాన కార్యదర్శి: దౌల్తాబాద్ మల్లేశం కోశాధికారి: సూరారం రాకేష్ కార్యదర్శులుగా వద్ది శరణయ్య : జాజిం భరత్ కుమార్, పి. శివశంకర్, ఆవుటి సిద్దప్ప. న్యాయ సలహాదారు : న్యాయవాది జాధవరావు,గౌరవ సలహాదారులు గా మల్లికార్జున్ నందర్పూర్ ఆవుటి మల్లేష్., ఆర్. బస్వరాజ్ గౌరవ సలహాదారు: సిద్దిలింగప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వీరశైవ సమాజం సభ్యులు తెలిపారు. నియోజకవర్గ వీరసేవ సమాజం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ



**వికారాబాద్ ప్రతినిధి,ఎప్రిల్25(ప్రజా జ్యోతి):** దుర్గాబాయి దేశ్ ముక్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ సంస్థ హైదరాబాద్ నందు 3 సంవత్సరాల టెక్నికల్ డిప్లమా కోర్సులకు అనాథ పిల్లలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలు, తల్లిని లేదా తండ్రిని కోల్పోయిన బాలికల నుండి అక్రమ రవాణాకు గురైన, దివ్యాంగుల బాలికలు డిప్లమా కోర్సు కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మహిళాభివృద్ధి –శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఇట్టి శిక్షను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి కోర్సులో 60 సీట్లు గాను మొత్తం 240 సీట్లలో తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలు తండ్రిని కోల్పోయిన నిరుపేద బాలికలకు కేటాయించబడుతుందని అంతేకాకుండా ఇట్టి బాలికలు పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్నా కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆమె తెలిపారు. ఇట్టి కోర్సులలో మూడు శాతం సీట్లు దివ్యాంగులకు కేటాయించడం జరిగిందన్నారు. కోర్సులలో ఎంపికైన బాలికలకు ఉచిత విద్య తో పాటు వసతి సౌకర్యం కల్పించబడుతుందని ఆమె అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు కులము (అనాధ బాలికలకు అవసరం లేదు), ఆదాయ ధ్రువీకరణ (అనాధ బాలికలకు అవసరం లేదు) , మరణ ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ సర్టిఫికెట్లను దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధ్రువపత్రములు జత చేసి మే 20 తేదీలోపు సమర్పించాల్సిందిగా తెలిపారు. ఇతర వివరములకు , బాల రక్ష భవన్ ( జిల్లా బాలల పరిరక్షణ విభాగం) సంగం లక్ష్మీబాయి స్కూల్ ఎదురుగా, ఎన్నేపల్లి చౌరస్తా, వికారాబాద్ జిల్లా , ఫోన్ నం : 9640863896, 9849672296 లను సంప్రదించవలసిందిగా ఆమె పేర్కొన్నారు.

## బిజెపి గూటికి చేరిన కాంగ్రెస్

# పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గోపాల్ రెడ్డి

– కాంగ్రెస్ పార్టీకి రాజీనామా లేక బిజెపిలో చేరిక



**నవబుపేట్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** నవాబు పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన పి గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా పనిచేస్తున్న ఆయన గురువారం కాంగ్రెస్ పార్టీకి తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యం సహకరించడం లేదని ఇప్పటివరకు నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం బిజెపి చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కే రత్నం ఆధ్వర్యంలో పి గోపాల్ రెడ్డి మాజీ వార్డు సభ్యులు పెంటా రెడ్డి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగింది.

### ఘనంగా 36వ వార్షికోత్సవం

## జరుపుకున్న నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్



కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ యాజమాన్యం -ఘనంగా 36వ వార్షికోత్సవం జరుపుకున్న నవీన ఆదర్శ హైస్కూల్. ముందుగా విద్యార్థులు ముఖ్య అతిథులకు ఆహ్వానం పలికి సంస్కృతి క కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వార్షిక పరీక్ష ల ఫలితాలు వెల్లడించి విద్యార్థులకు ప్రైజులు , నోట్ బుక్స్ ప్రశంస పత్రాలు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందజేశారు. కార్యక్రమని కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ హెడ్మాస్టర్ శీలాదేవి మాట్లాడుతూ నవీన అంటే కొత్తదనం. ఆదర్శ అంటే అందరికీ ఆదర్శం మని మిగతా పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న ఏకైక పాఠశాల అని తెలిపారు. స్కూల్ ఫౌండర్ డి. వెంకటయ్య రిటైర్డ్ టీచర్, మాట్లాడుతూ 36 సంవత్సరాల అనుభవంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఏకైక పాఠశాల నవీన్ ఆదర్శ హైస్కూల్ అని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ ముదిరాజ్, పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, మాట్లాడుతూ నవీన ఆదర్శ స్కూల్ లో చదివిన విద్యార్థులు డాక్టర్స్, ఇంజనీర్స్, టీచర్స్, పోలీస్ , లాయర్స్, లెక్చరర్స్, బిజినెస్ మాన్, అయ్యారని మరియు మంచి ఉన్నత చదువులు చదివి అన్ని రంగంలో ముందున్నారని తమ పాఠశాలలో చదివి ఉన్నత పదవులలో న్నా పూర్వ విద్యార్థులు పాము చదువుకున్న పాఠశాలకు విచ్చేసి తమ అమూల్యమైన సందేశాలను విద్యార్థులకు చెబుతూ తమ విధేయతను చాటుతున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు , కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, అరుణ, నాగేంద్రమ్మ, అరుణ జ్యోతి, ఫాతిమా, సన్న, శకుంతల, మేహరాజ్, మహేందర్ , సునీత, వేదవతి, జనార్దన్, మరియు విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలను ఓటు బ్యాంకుగా చూడవద్దు



కొడంగల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి న్యూస్ కొడంగల్ మండల కేంద్రంలో గురువారం ముస్లిం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎస్ ఎస్ కే సలీం విలేకరులతో మాట్లాడుతూ మన దేశం భారతదేశం విన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పిన దేశం మన దేశం అని అలాంటి మన దేశంలో మైనారిటీలను ఓటు బ్యాంకుగా పలు రాజకీయా పార్టీలు వాడుకొని పబ్బం గడుపుకుంటున్నాయని చురకలాంటించారు . ఓ పక్క ప్రధాని భారతదేశంలోని 140 కోట్ల మంది ప్రజలు నా కుటుంబం అంటున్నాడు అందులో ముస్లింలు కూడా ఉన్నారు కదా! ముస్లింలను ఓటు బ్యాంకు రాజకీయాలతో ముడి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. భారతదేశంలో నివసిస్తున్న ప్రతి ఒక పౌరుడు భారతీయుడని దాని తర్వాతనే ఏదైనా అని మతం అనేది వారి వారి విశ్వాసాలపై ఆధారపడి ఉంటుందని దేశంలో హిందూ, ముస్లిం, సిక్కు , క్రిస్టియన్ , తదితర మతాలకు సంబంధించిన ప్రజలందరూ ఒకటేనని అలాంటప్పుడు ముస్లింలని వేరు చేసి మాట్లాడడం తగదని పలు రాజకీయ పార్టీలకు విన్నవించారు . ముస్లింలను రాజకీయ ఓటు బ్యాంకు గా చూడవద్దని భారతదేశ పౌరుడిగా చూడాలని కోరారు . భారతదేశ అభివృద్ధిలో మైనారిటీల పాత్ర ఎంతగానో ఉందని అలాంటి మైనార్టీలను ఎన్నికలలో రాజకీయంలో మైనార్టీలను బూచిగా చూపించడం తగదని, ఓటు అనేది వారి వారి హక్కు అని ఓటు హక్కు వచ్చిన వారందరూ విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలనికోరారు.

## స్నేహితుడి కష్టాల్లో మావంతు సాయం



దోమ ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా పని చేస్తున్న మంగలి పద్మమ్మ కు కొన్ని రోజుల క్రితం కంటి ఆపరేషన్ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 2009-2010 పదోవ తరగతి బ్యాచ్ విద్యార్థులు అందరూ కలిసి ఆమె వైద్య ఖర్చుల కోసం 16,500/- రూపాయలను ఆమె కుమారుడైన శ్రీకాంత్ కు తన స్నేహితులు అందజేయడం జరిగింది.

## భద్రత నియమాలు పాటించని అధికారులు

- ఎన్ హెచ్ 44 విద్యుత్ దీపాల తనిఖీ
- ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు



రాజాపూర్ ఏప్రిల్ 25 ( ప్రజాజ్యోతి ):- భద్రత నియమాలు పాటించకుండా జాతీయ రహదారి అధికారులు రాజాపూర్ మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై విద్యుత్ ద్వీపాల తనిఖీ చేపట్టారు. గురువారం రాయికల్ టోల్ ప్లాజా కు సంబంధించిన అధికారులు జాతీయ రహదారి 44 పై ఎలాంటి భద్రత నియమాలు పాటించకుండా విద్యుత్ దీపాలు తనిఖీ చేపట్టారు. రహదారి భద్రత నియమాల ప్రకారం రహదారిపై ఏదైనా పనులు జరుగుతున్నప్పుడు కనీసం 300 మీటర్ల ముందే సూచిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించాలి ఈ రహదారి 44 పై 100 కిలోమీటర్ల వేగంతో వాహనాలు దూసుకొస్తుంటాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా విద్యుత్ దీపాల తనిఖీ చేపట్టారు ఏదైనా భారీ ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరని పలు వాహనదారులు వాపోతున్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ పాలమూరు రోడ్ షోను సక్సెస్ చేద్దాం

- బీఆర్ఎస్ రాజాపూర్ మండల అధ్యక్షులు

మేకల శ్రీశైలం యాదవ్ జడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్



రాజాపూర్ ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి):- తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ రోడ్డు షోను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, జెడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్ కోరారు. శుక్రవారం రాజాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలను కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగమ్మ గూడ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భర్త నరసింహా నాయక్, బీఆర్ఎస్ యువత విభాగం మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్, పార్టీ మండల ఉపాధ్యక్షులు రాచమల్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ ప్రచార పర్యటనను విజయవంతం చేయండి

- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్
- నేడు మండలంలో పలు గ్రామాల్లో ప్రచార పర్యటన



యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ ప్రచార పర్యటనను విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ గురువారం కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బూర నర్సయ్య గౌడ్ నేడు ఉదయం 10 గంటలకు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించనున్నారని రవీందర్ పేర్కొన్నారు. ప్రచార పర్యటన మొండి గౌరెల్లి లో ప్రారంభమై నల్లవెల్లి, మాల్, తక్కల్లపల్లి, మేడిపల్లి, నందివనపర్తి, చింతుల్ల, చౌదర్పల్లి గ్రామాల్లో కొనసాగి యాచారంలో ముగియనున్నట్లు పేర్కొన్నారు. పర్యటనలో బిజెపి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు గైరుహాజర్




నందిగామ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి): నందిగామ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధికారులు ఎవరికి ఎలాంటి సమాచారం ఇవ్వలేరు, అధికారుల నిర్లక్షంతో సర్వసభ్య సమావేశానికి అధికారులు గైరుహాజరు అయ్యారు.

- గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలి
- ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్

వేసవి కాలంలో ఎండలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ అన్నారు. అధికారులు గ్రామాల్లో అభివృద్ధి పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తం

– సురేష్ షెట్కార్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

– బోరంచ ఎత్తిపోతల ద్వారా 3000ఎకరాలకు సాగులోకి

– వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర



**అందోల్, ఎప్రిల్25 (ప్రజాజ్యోతి):** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతీ వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిహ అన్నారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని రేగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే వేసవి వరకు బోరంచ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించి రేగోడు చెరువుకు నీళ్లు అందిస్తామని అన్నారు. బొరంచ ఎత్తి పోతల పథకం ద్వారా 3000 ఎకరాలకు సాగునీరు ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలో పూర్తిస్థాయి మౌలిక వసతులే లక్ష్యంగా నిధులు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు ఏమి కావాలో తనకు బాగా తెలుసు అని అన్నారు. విద్యా వ్యవస్థ, విద్యార్థుల మౌలిక వసతుల పైన ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రజల భవిష్యత్తుకు ప్రభుత్వం అన్ని విధాల ముందస్తు ప్రణాళికతో ఉందని, ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చి తీరుతుందని అన్నారు. గత ప్రభుత్వ నాయకుల మాయ మాటలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు జూట వాగ్దానాలు ఇవ్వలేదని, అలాంటి అబద్ధపు వాగ్దానాలు కేవలం గత ప్రభుత్వ నాయకులకె చెల్లితాయని అన్నారు. శంకరంపేట లో జరిగే ముఖ్యమంత్రి సమావేశానికి ప్రతి కార్యకర్త హాజరు కావాలని కోరారు. అంతకుముందు రేగోడ్ మండల సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు గొల్ల కృష్ణ మూర్తి యాదవ్ మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మున్నూరి కిషన్, జెడ్పిటిసి యాదగిరి, ఎంపీపీ సరోజన సాయిలు, పార్టీ ప్రెసిడెంట్ దిగంబర్, కోఆప్షన్ చోటు మియా, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ రావు కులకర్ణి, గున్న సంగమేశ్వర్, రాధా కిషన్, శంకర్, రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాపై అత్యాచారం, హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

– నిందితులను రిమాండ్‌కు తరలించిన కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాస్‌రావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** మహిళ పై దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన సంఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి ఏసిపి ఏ శ్రీనివాసరావు మీడియా సమావేశం లో తెలిపారు. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి వై జంక్షన్ ప్రాంతంలోని షాపింగ్ కాంప్లెక్స్ లోని షెటర్ ముందు చిత్తు కాగితాలు ఏరుకునే గుర్తు తెలియని మహిళ (45) పై ఇద్దరు య-ువకులు అర్ధరాత్రి అత్యాచారం చేసి దారుణంగా హత్య చేసిన సంగారెడ్డికి చెందిన ఇద్దరు యువకులను కూకట్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు సంగారెడ్డి పట్టణంలో ఓ బార్ షాపులో పనిచేస్తూ ఆరోజు అర్ధరాత్రి వరకు బార్ షాపులో పనిచేసిన నితిన్ కుమార్ దేవ్, రాహుల్ సాహు అనే యువకులు అర్ధరాత్రి వరకు పనిచేసిన అనంతరం మద్యం తాగి, మత్తులో సంగారెడ్డి నుండి కూకట్ పల్లి వై జంక్షన్ వరకు లాంగ్ డ్రైవ్ రావడంతో కూకట్ పల్లి వై జంక్షన్ ప్రాంతంలో చిత్తు కాగితాలు ఏరుకునే మహిళ కనిపించడంతో ఇద్దరు నిందితులు కలిసి ఆమెపై అత్యాచారం చేసి అనంతరం హత్య చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తెల్లవారుజామున సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ ఇద్దరు యువకులు ఆ రాత్రి బైక్ పై వచ్చి అగత్యానికి పాల్పడినట్లు సీసీటీవీ ఫుటేజ్ లభ్యం కావడంతో ఇద్దరు యువకులను సంగారెడ్డిలో అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా బాలానగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూకట్ పల్లి ఏసిపి కె శ్రీనివాసరావు పర్యవేక్షణలో కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ తోపాటు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకన్న, సబ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ తో పాటు కానిస్టేబుల్ తదితరులు కేసును చేదించారు. ఈ కేసును త్వరగా చేదించిన క్రైమ్ సిబ్బందికి సిపి చేత రివార్డ్స్ అందజేస్తామని ఏసిపి తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి, అడ్మినిస్ట్రేషన్‌పై స్పష్టత లేదు

– కాంగ్రెస్ పార్టీ అంటేనే కరువు పార్టీ – మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

– కాంగ్రెస్ పాలనలో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు

– మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు అడ్మినిస్ట్రేషన్ ఎలా చేయాలనే దానిపైనే స్పష్టత లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎద్దేవ చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఆరుగురు ఎమ్మెల్యేలు మాజీమంత్రి చామకూర మల్లారెడ్డి మొదలుకొని ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు , సుధీర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి కేపి వివేకానందగౌడ్, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, దయానంద్ , కంటోన్మెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థిని నివేదిత తో పాటు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని 9 మంది బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ముఖ్యనాయకులు ఏకతాటిపైకి వచ్చి మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని దిమా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పాలనపరమైన ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చామని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాగానే ఎండిపోయిన చెరువులు, వెలగని విద్యుత్ కాంతులు, సకాలంలో అందని సంక్షేమ పథకాలతో రాష్ట్ర అతలాకుతలమవుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ప్రజలు అసహనం చెందారని వారికి ఆశ చూపి ఇస్తానన్న పథకాలను ఒకటి కూడా ఇవ్వకపోవడంతో ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపించే వారే కరువయ్యారని అన్నారు. ఎంపీ గా పోటీ చేసేందుకు ప్రధాన పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని బిజెపి నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి సునీత మహేందర్ రెడ్డి ఇద్దరు కూడా స్థానికేతరులు అని అన్నారు. మల్కాజ్గిరి ప్రజలందరూ తమ ఎమ్మెల్యేలను ఎలా గెలిపించారు తనని కూడా గెలిపించి ఆశీర్వదించాలని వారు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాకుండా పార్లమెంటులో ప్రజా సమస్యలపై కొట్లాడుతానని వెల్లడించారు.

## శివమ్మ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తా

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల శివమ్మకాలనీ అసోసియేషన్ సభ్యులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ సమస్యల పై చర్చించారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రైనేజీ నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయి కానీ మ్యాన్ హెూల్ లోపల ప్లాస్టిగ్ లేక నిరంతరం పుడుకుపోయి జామ్ అవుతున్న సమస్యను కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను వారికి వివరించారు. వీలైనంత త్వరగా మ్యాన్ హెూల్స్ అన్నింటికీ లోపలవైపు సిమెంట్ ప్లాస్టింగ్ చేయిస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు మనందరం కృషి చేయాలని కాలనీ వారిని కోరారు. కాలనీ అసోసియేషన్ సభ్యులందరు కాంగ్రెస్ పార్టీకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, కాలనీ అధ్యక్షులు కాయితి నరసింహులు, గౌరవ అధ్యక్షులు ఎన్. సిద్దయ్య, జె.నరసింహ, రామచందర్, గిరి, మోజెస్, వై.శ్రీను, రాజు, ఎ. సతీష్, మన్యం, చారి, ప్రసాద్, జె.అంజి, శేఖర్, నవీన్, హుస్సేన్, జగన్, కె.కృష్ణ, బోసు, గుత్తయ్య, రాఘవేంద్ర, అన్వర్, బాలయ్య, నరసింహులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్, ప్రగతి నగర్ లో డ్రైనేజీ నిండిపోయి రోడ్లపైకి రావడంతో దుర్గంధం ఏర్పడి బస్తీవాసులు తీవ్ర డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొన్న మున్సిపల్ వార్డు మెంబర్ మండల సువర్ణ ఈ సమస్యని ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వాటర్ వర్క్స్ అధికారి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి వారి సహాకారంతో బస్తీలో ఇబ్బందికరంగా ఉన్న చిన్న డ్రైనేజీ పైప్ లైన్ వ్యవస్థను తొలగించి, వాటి స్థానంలో నూతనంగా పెద్ద పైప్ లైన్ తో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం తో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో అనిత, లక్ష్మి, తారమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా సత్యం శ్రీరంగం
- అసోసియేషన్ అధ్యక్ష భాద్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తా
- నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** నిర్మాణదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం హోటల్ ఎస్వీఎం గ్రాండ్, ఆల్విన్ క్రాస్ రోడ్స్, మియాపూర్‌లో బుధవారం రాత్రి జరిగింది. వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సలహాదారు డా. సత్యం శ్రీరంగం వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ కొత్త ఎక్సిక్యూటివ్ కమిటీని మరియు కొత్తగా చేరిన సభ్యులను పరిచయం చేసారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా లక్ష్మీనారాయణ, నేరేడ్కో తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ గా డా. సత్యం శ్రీరంగం గార్లను నియమించినందుకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సలహాదారు డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణదారుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, చైర్మన్ ప్రేమ కుమార్, వైస్ చైర్మన్ వడ్డేపల్లి రంగారావు, సలహాదారులు చెన్నారెడ్డి, నర్రా నాగేశ్వర రావు, ట్రెజరర్ సుభాష్ బాబు, ఉపాధ్యక్షులు కోటేశ్వర రావు, మన్నే రవి, వెలువోలు శ్రీనివాస రావు, కార్యనిర్వాహక కార్యదర్శులు నరేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, ధీరజ్ కుమార్ మరియు పెద్దఎత్తున బిల్డర్స్ పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున కాంగ్రెసులో చేరిన బిఆర్ఎస్ నేతలు





**మొయినాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ నుండి మొయినాబాద్ మండల్ బిఆర్ఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ అల్లం సత్యన్నారాయణ, తెలంగాణ ఉద్యమకారుడు మొయినాబాద్ మండల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ సురేష్ గౌడ్, పుల్ల రెడ్డి, కుమ్మరి రామచంద్రయ్య, కుమ్మరి కృష్ణ, ఎలగని కృష్ణ, ఎలగని భిక్షపతి గౌడ్, ఎలగని వినయ్ గౌడ్, గజ్జల భిక్షపతి, బి గణేష్, ఎండీ హమీద్, ఇతరులు గురువారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి గ్రామ కాంగ్రెస్ ప్రెసిడెంట్ న్యాలాటి రాజేష్, అమరెందర్ రెడ్డి, కావాలి రమేష్, ఉపాధ్యక్షుడు అనిల్, మల్లేష్ మహిపాల్, శివ కుమార్, మహేష్, శ్రీకాంత్, జయరాజు, స్వామి, మాజీ సర్పంచ్ చంద్రయ్య, ఎంగని యాదయ్య, రాహుల్, ప్రభాకర్, ఈ. వెంకటేష్, అనంత రెడ్డి, శివారెడ్డి, బక్క విజయ్ కుమార్, చిట్టిబాబు, రవి బాబు, చేవెళ్ళ రవీందర్, భిక్షపతి, శ్రీశైలం, మాజీ ఉప్పు సర్పంచ్ రాజు, జయారత్నం, మహమూద్, నడికూడా మహేందర్, బక్క సురేష్, న్యాలాటి మోహన్, పాల్గొన్నారు. కాగా గురువారం నాడు యెన్కెపల్లి గ్రామం నుండి రంజిత్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు న్యాలాటి రాజేష్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కావాలి రమేష్ ముదిరాజ్. మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం యాదవ్. జె ల్లెలా మహేందర్. సాకలి మల్లేష్, తదితరులు హాజరయ్యారు.

## 28న ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్, స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ 'నాట్య మహోత్సవం'

- పోస్టర్ ఆవిష్కరించిన లయన్ డా ఇఎస్ఎస్‌నారాయణ మాస్టర్



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ, స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'నాట్య మహోత్సవం-2024'ను నిర్వహిస్తున్నామని అకాడమీ స్థావస్తాపక అధ్యక్షుడు లయన్ డా.ఇఎస్ఎస్.నారాయణ మాస్టర్ తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, కూచిపూడి, భరతనాట్యం గురువు డా.సురభి శారద, కేంద్ర సెన్సార్ ఫిలింబోర్డు సభ్యుడు క్రిష్ణాధిశుషు, మాష్టార్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కూచిపూడి, భరత నాట్యం, కథక్, పేరిణి తదితర శాస్త్రీయ నృత్యాలతోపాటు జానపద, దేశభక్తి, సినిమా, నాట్య కళాకారుల నాట్య ప్రతిభను ప్రోత్సహించడానికి ఈ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నాట్య మహోత్సవంలో పాల్గొన్న ప్రతి నాట్య కళాకారులకు సర్టిఫికెట్, మెమోంటో ప్రదానం చేస్తామని నారాయణ మాష్టార్ తెలిపారు. 6 సం.ల నుంచి 60 ఏళ్ళలోపు వారు ఈ మహోత్సవంలో పాల్గొని నాట్య ప్రదర్శన ఇవ్వొచ్చని తెలిపారు. నాట్య కళాకారులు సన్మానం పొందడానికి, నాట్య గురువులు ఈనెల 27వ తేదీలోగా ఫోన్ : 9652347207లో సంప్రదించి పేర్లు రిజిస్టర్ చేయించు కోవాలని కోరారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం




**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన బాధ్యులు వాహనాలపై చలనాలు ఉన్నవారు ఏప్రిల్ 26 నుంచి 27 వ తేదీ వరకు చేవెళ్ల కోర్టులో జరిగే లోక్ అదాలత్ ద్వారా క్లియర్ చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ దాలత్ రెండు రోజులు మాత్రమే ఉంటుందని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం



**మొయినాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా వీరన్నపేట్, మోత్కుపల్లి, చందానగర్, చిలుకూరు గ్రామాలలో గురువారం ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్ , ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి అత్తాపురం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజ మల్లేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి, ఓబీసీ మోర్చా జిల్లా అధికారం ప్రతినిధి మల్లేస్ మండల ఉపాధ్యక్షులు తోక పాండు, కృష్ణపురం రఘు, మండల నాయకులు ఇరుకుల విట్టల్, బూత్ అధ్యక్షులు కుమ్మరి రమేష్ ఖైదాల శ్రీనివాస్,రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్సాన్‌పల్లిలో రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట ఉత్సవాలు

- నేటినుండి నాలుగు రోజుల పాటు జరుగనున్న జాతరకు ఏర్పాట్లుపూర్తి



**అందోల్, ఎప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట ఉత్సవాలు కన్సాన్ పల్లి గ్రామంలో నేటినుండి నాలుగురోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. అందోల్ మండలం కన్సాన్ పల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతనంగా నిర్మించారు. కన్సాన్ పల్లి గ్రామ శివారులో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే ప్రతిష్ట ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. రంగంపేట పీఠాధిపతులు మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆశీస్సులతో గ్రామంలో జరిగే ప్రతిష్ట ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినవి. ఈ ఉత్సవాల్లో భాగంగా26న శుక్రవారం ఉదయం గ్రామంలో దేవతామూర్తుల ఊరేగింపు ఉంటుంది. అనంతరం ఆలయ ప్రాంగణంలో యఘ్నయాగాదులు నిర్వహిస్తారు. సాయంకాలం ప్రతిష్టా మూర్తుల జలాదివాసం ఉంటుంది. 27న శనివారం రుద్రహోమము జరిపిస్తారు. 28న ఆదివారం ఉదయం8:45 నిమిషములకు యంత్ర ప్రతిష్ట, ద్వజస్థంభ ప్రతిష్ట నిర్వహిస్తారు. ఆదివారం నిర్వహించే అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొంటారు. 29న సోమవారం మధ్యాహ్నం 3గంటలకు అమ్మవారికి బోనాల సమ-ర్పణ, సాయంత్రం 6గంటలకు అమ్మవారి కళ్యాణం జరుగనుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పతిష్ట వేడుకకు అన్ని ఏర్పాట్లు పూర్తవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## మానుక రుక్కమ్మ గారి జ్ఞాపకార్థ మెమోరియల్ టోర్నమెంట్



**మొయినాబాద్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మానుక రుక్కమ్మ జ్ఞాపకార్థ మెమోరియల్ టోర్నమెంట్ నిర్వహించారు. చిన్న పిల్లలకు , యువతకు, స్త్రీలకు , వృద్ధులకు వయ-సుతో పని లేకుండా క్రీడలలో పాల్గొన్నారు. తగ్గపార్ లో వృద్ధులు మానుక దావీదు టీం, మానుక వందనం టీం పోటీలో తలపడగా మానుక దావీదు టీం విజయం సాధించారు. త్రో బాల్ విభాగంలో స్త్రీలు రెబక టీం, జెస్సికా టీం పోటీలో తలపడగా రెబక టీం విజయం సాధించారు. కాగా తగ్గపార్ విభాగంలో పురుషులు జాన్ సీనా టీం, భిక్ష యాదవ్ టీం పోటీలో తలపడగా జాన్ సీనా టీం విజయం సాధించారు. అధ్యక్షులు మానుక ప్రవీణ్, ఉపాధ్యక్షులు మానక సందీప్, సంఘ సభ్యులు మానుక ప్రభాకర్, మానుక దేవిడ్, మైలారం ప్రవీణ్, మానుక రాజు, పెంజర్ల రవి, సంఘ కమిటీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించడం జరిగింది.

# జహీరాబాదులో పాటిల్ గెలుపు లాంచనమే..

– భారీ మెజారిటీయే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

– జహీరాబాద్ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ ఆలె భాస్కర్





**అందోల్, ఎప్రిల్25 (ప్రజాజ్యోతి):** జహీరాబాదులో బిబిపాటిల్ గెలుపు ఇక లాంచనమే అని కార్యకర్తలు, నాయకులు శ్రమపడాల్సింది భారీ మెజార్టీ కొరకే అని జహీరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఆలె భాస్కర్ పేర్కొన్నారు. అందోల్ నియోజకవర్గ పరిధిలోని పుల్కల్ మండలంలో గురువారం భారతీయ జనతా పార్టీ నిర్వహించిన మండల కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఆలె భాస్కర్ రాజ్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో జహీరాబాద్ లో బిబి పాటిల్ గారు గెలవడం ఖాయం అన్నారు. కానీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ గెలుపుపై ధీమాతో అశ్రద్ధ వహించరాదని భారీ మెజారిటీ కొరకు ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేయాలన్నారు. నరేంద్ర మోడీ అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, దేశ భద్రత వంటి అంశాలను కార్యకర్తలు, నాయకులు నిర్వహించే ఇంటింటి ప్రచారంలో ఓటర్లతో పంచుకోవాలని సూచించారు. బూతులో ప్రతీ ఓటరును కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, సీనియర్ నాయకులు రమేష్ పాటిల్, అందోల్ అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, మండల కోఆర్డినేటర్ సుమన్, మండల అధ్యక్షులు కుమ్మరి పందరి, మండల ఉపాధ్యక్షులు నవీన్, లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు జగన్ గౌడ్, యాదయ్య మరియు మోర్చాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా షాబాద్

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ జన సమీకరంతో ర్యాలీ



**షాబాద్ ప్రజాజ్యోతి (25.04.2024)** చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గారి నామినేషన్ వేస్తున్న సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ జన సమీకరంతో ర్యాలీగా బయలుదేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు, టీపీసీసీ కార్యదర్శిలు సురేందర్ రెడ్డి గారు, రామ్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ గారు ఎంపీటీసీలు గుండాల అశోక్ గారు, మల్లేష్ గారు, జయమ్మ వెంకట్ రెడ్డి గారు, కుమ్మరి చెన్నయ్య గారు , మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి గారు, జనార్దన్ రెడ్డి గారు ,ఖాజామియా పటేల్ గారు ,కోరి చిన్నయ్య గారు, దర్శనాల బుచ్చయ్య గారు,మహేందర్ గౌడ్ గారు, నర్సింలు గారు, బుర్ర ఆంజనేయులు గౌడ్ గారు,పి.ఎ.సి. ఎస్. ఉపాధ్యక్షుడు మల్లేష్ గారు, నాయకులు తమ్మలి రవీందర్ గారు ,అక్తర్ పాషా గారు, చేవెళ్ల స్వామి గారు, సుభాష్ రెడ్డి గారు, కిషోర్ నాయక్ గారు, రాహుల్ గుప్తా గారు, సంజీవరెడ్డి గారు, కృష్ణారెడ్డి గారు, ప్రభాకర్ రెడ్డి గారు , గోవర్ధన్ రెడ్డి గారు, మాధవ రెడ్డి గారు, సత్యం గారు మరియు ముఖ్య నాయకులు మరియు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,వివిధ గ్రామాల ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# బండి సంజయ్ వేసిన నామినేషన్

– హాజరైన గుజరాత్ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 25, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ బాయ్ పటేల్, కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి, మహిళా నాయకురాలు గంద్ర నళిని, కిరణ్ హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి బండి సంజయ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు.

## దోమను నియంత్రించాలంటే

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– ఏంటోమోలోజి ఎఈ భాస్కర్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** దోమలను నియంత్రించాలంటే ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏంటోమోలోజి ఎఈ భాస్కర్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గరువారం ఖైరతాబాద్ సర్కిల్ 17 లో దోమల నివారన లో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అమీర్పేట్ చౌరస్తా నుండి బాపునగర్ చౌరస్తా, ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ నుండి బాపు నగర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అనీస్, ఈ ఎఫ్ ఏ ఎస్ ప్రభాకర్, నాగేందర్,సుమన్, ఏంటోమోలోజి వర్కర్స్ పాల్గొన్నారు.

# వేగంగా విస్తరిస్తున్న యాక్సెస్ మెడిటెక్

– ఈ ఏడాది చివరిలోపు 30 నుండి 40% కొలువులు పెంచనున్న సంస్థ

– కొత్త మార్కెట్లు, కొత్త ఆవిష్కరణలే యాక్సెస్ మెడిటెక్ లక్ష్యం

– ఘనంగా ఇన్సూర్‌టెక్ లీడర్ 17వ వార్షికోత్సవం

– సాంకేతిక అభివృద్ధి కోసం ప్రణాళికలను ఆవిష్కరణ




**రాజేంద్రనగర్ 25 ఏప్రిల్ (ప్రజాజ్యోతి)** ఇన్సూర్‌టెక్ రంగంలో అగ్రగామిగా ఉన్న యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో తన భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలను ప్రకటించడం ద్వారా తన 17వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సయ్యద్ ఐజాజుద్దీన్, ప్రాజెక్ట్ డెలివరీ హెడ్ సాయి మేఘన కొలనుపాక మరియు చీఫ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆఫీసర్ మీర్జా ముంతాజ్ అలీ బేగ్ మీడియాను ఉద్దేశించి కంపెనీ విజయగాథ మరియు భవిష్యత్తు ప్రణాళికలను పంచుకున్నారు. హైదరాబాద్ ఆధారిత యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ బీమా కంపెనీలు, థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్‌లు, అగ్రిగేటర్లు మరియు ఇన్సూరెన్స్ బ్రోకర్ల కోసం రూపొందించిన అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ %ಡ% సేవలను అందిస్తూ, ఇన్సూరెన్స్ టెక్ రంగంలో అగ్రగామిగా నిలిచింది. ఆధునిక సాంకేతికత మరియు ఈఆర్పీ పరిష్కారాలతో ప్రపంచ బీమా పరిశ్రమను శక్తివంతం చేయడం కంపెనీ లక్ష్యం, బీమాదారులు అసమానమైన సామర్థ్యం మరియు చురుకుదనంతో కొత్త ఆవిష్కరణలు, సహకరించడం మరియు ఆపరేట్ చేయగలరు. వ్యవస్థాపకుడు మరియు సీఈఓ శ్రీ సయ్యద్ ఐజాజుద్దీన్ మాట్లాడుతూ “మేము మా 17వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా మా ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళికలను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. మేము కొత్త మార్కెట్‌లలోకి విస్తరించడం, కొత్త ఉత్పత్తులు లేదా సేవలను పరిచయం చేయడం, పెట్టుబడి పెట్టడం లక్ష్యంగా పెట్టుకున్నాము. పరిశోధన మరియు అభివృద్ధి, మరియు మేము కొత్త ఉత్పత్తులను అమలు చేస్తున్నాము, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాడ్యూల్‌లను కలిగి ఉన్నాము. తదుపరి త్రైమాసికంలో 30 నుండి 40% మంది ఉద్యోగులను నియమించుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము అన్నారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో చిన్న స్టార్టప్‌గా ప్రారంభమైన కంపెనీ ఇప్పుడు మాదాపూర్‌లో 80,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పెద్ద ప్రదేశానికి మారుతున్నట్లు మిస్టర్ ఐజాజుద్దీన్ తెలిపారు. యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రస్తుతం సౌదీ అరేబియా, దుబాయ్ మరియు హైదరాబాద్‌లో శాఖలను కలిగి ఉంది మరియు మధ్యప్రాచ్య దేశాలలో తన ఉనికిని విస్తరించాలని యోచిస్తోంది. యాక్సెస్ మెడిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సగర్వంగా 2014 మరియు 2016 మధ్య సంపాదించిన గౌరవనీయమైన సిఎంఎంఐ స్థాయి–%×××% అక్రిడిటేషన్‌ను కలిగి ఉంది, నాణ్యత మరియు పనితీరు పట్ల కంపెనీ యొక్క అచంచలమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. సయ్యద్ ఐజాజుద్దీన్, భీమా పరిశ్రమలో విశిష్ట వృత్తి నిపుణుడు, 27 సంవత్సరాలకు పైగా ఫలవంతమైన వృత్తిని కలిగి ఉన్నాడు. బీమాలో లోతైన నైపుణ్యంతో, అతను ప్లాన్ డిజైనింగ్, రిస్క్ ప్రొజెక్షన్ మరియు రంగానికి తగిన సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో రాణిస్తున్నాడు. ఐజాజుద్దీన్ యుకెలోని చార్టర్డ్ ఇన్సూరెన్స్ ఇన్‌స్టిట్యూట్ మరియు యుఎస్‌ఎలోని అమెరికాస్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ల వంటి గౌరవనీయమైన సంస్థల నుండి వృత్తిపరమైన అర్హతలను కలిగి ఉన్నాడు. ఈ రంగంలో తన అధికారాన్ని పటిష్టం చేసుకున్నాడు.

# రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం హర్షనీయం

– బకున సంజన

– వెల్లువెత్తుతున్న పలువురి అభినందనలు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మంచాల మండల పరిధిలోని జాపాలకు చెందిన బకున చంద్రకాంత్ సుకన్య కుమార్తె సంజన రాష్ట్రంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా సంజన తల్లిదండ్రులు ఆమెకు కేక్ తినిపించి అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రుల సహకారంతో అధ్యాపకుల బోధనతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి ఈ ఘనత సాధించానని రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని సంజన పేర్కొంది. ఇంటర్ మొదటి ఏడాదిలో 470 మార్కులకు 468 మార్కులు సాధించిన సంజనకు గ్రామస్తుల, బంధుమిత్రుల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# దేవుళ్ళ పైన ఓట్లు కేసీఆర్‌కు తిట్లు

– ముఖ్యమంత్రి ప్రజాపాలన అంటే ఇదేనా!

– మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి.

– చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం






**చేవెళ్ల ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్రావు ముదిరాజ్ స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య స్థానిక నేతలతో కలిసి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ.... పార్లమెంటు పార్టీ కార్యాలయాన్ని మొదటగా చేవెళ్ళలో ప్రారంభించడం శుభసూచికమన్నారు. 94 కులాల గొంతు కాసాని జ్ఞానేశ్వర్రావు ముదిరాజ్ అని బీసీ వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ రంజిత్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టిన అభిమానం లేదన్నారు. అధికారం చేపట్టి నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ వాళ్లకు అహంకారం పెరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు పరిపాలన చేయడం చేతకాక ప్రజాపాలన గాలికొదిలారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ ను తిట్టడమంమె పనిగా పెట్టుకున్నారన్నారు. దేవుళ్ళ మీద ఓట్లు... కెసిఆర్ కు తిట్లు అన్నట్టు ముఖ్యమంత్రి ప్రసంగం ఉ ఒదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న గ్యారంటీ కార్డ్స్ ప్రజలకు ప్రజలకు ఎందుకు రాలేవని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలుపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ వీధినా నాయకులకు ఓటర్లే బుద్ధిచెప్పాలన్నారు. మొయినాబాద్ 111జి ఓ షాబాద్ కంపెనీ శంకర్ పల్లి అభివృద్ధి ప్రజల కళ్ళకు కనబడుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు తిరగబడుతున్నారు. గ్రామల్లోబూత్ కమిటిలు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా వారు బాధ్యత గా పనిచేస్తారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదని కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే నియోజకవర్గంలో రెండు మర్డర్లు జరిగాయి అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. మధ్యాహ్నం తీసుకుపోయిన వ్యక్తి సాయంత్రం మర్డర్ కావడం ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. కార్యక్రమం అనంతరం ముడిమ్యల గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డిని చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గా ఎన్నుకొని నియామక పత్రని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ కన్సెన్సీ ఇంచార్జ్ రాంబాబు. డీసీఎంఎస్ చైర్మన్ పట్లొల్ల కృష్ణారెడ్డి పరిగి కాన్సెన్సీ ఇంచార్జి బట్టు రాంచందర్ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్ మాజీ గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ మంగలి యాదగిరి చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి సర్పంచ్ లు జంగారెడ్డి సులోచన అంజన్ గౌడ్ కొత్త కాపు ప్రభాకర్ రెడ్డి కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ మద్దెల చింటూ బొజ్జంకి దర్శన్ శివకుమార్ దండు సత్తి అత్తేల్లి రాఘవేందర్ రెడ్డి బుర్ల మహేష్ వెంకటేష్ ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు తోట చంద్రశేఖర్ శేరి రాజు కేసారం శ్రీనివాస్ శశిధర్ రెడ్డి తెలుగు శ్రీనివాస్ రామా గౌడ్ గోని కరుణాకర్ రెడ్డి కసిరే వెంకటేష్ నారాయణ బీసీ సెల్ మండల అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

– అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

– సరైన పత్రాలు లేని 23 వాహనాలు స్వాధీనం – జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి




**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు అడిషనల్ ఎస్పీ.తేజావత్ అన్నారు. జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజావత్ గారి ఆద్వర్యంలో వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగాలగుట్ట ఏరియాలో గురువారం సాయంకాలం సమయంలో 40 పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ స్థానిక ప్రజలతో మట్లాడుతు... ప్రజల రక్షణ గురించి ప్రజల లో భద్రతాభావం ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా? అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగా చేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యంతోనే ఈ యొక్క కార్యక్రమ%శీ% నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాల కొరకు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 23 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అధికారులు వెల్లడించారు. అందులో 05 నంబర్ ప్లేట్ లేని వాహనాలు,18 ఎలాంటి పత్రాలు లేని వాహనాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మైనార్లకు వాహనాలు ఇవ్వవద్దని, త్రిబుల్ రైడింగ్ వెళ్లవద్దని, మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని,డాక్యుమెంట్స్ లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసుల కు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుముఖం పట్టడంతో పాటు ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చన్నారు. ఈ యొక్క కార్యక్రమా%శీ% తరుచుగా నిర్వహిస్తామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా,గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాల సంఖ్య ఎక్కువైందని అదేవిధంగా ఈ మధ్యలో వెక్ అప్ ద్వారా ప్రజలు మోసపోతున్నారని అటువంటి ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్లు నమోదు అని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని కోరారు. ప్రతి ఒక్క కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ యొక్క కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి. వెంకటేశ్వర రావు. సర్కిల్ ఇన్స్పెక్టర్. నాగ భూషణ రావు ,వనపర్తి సర్కిల్ ఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ , హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు

– బిజెపి ఎంపి అభ్యర్థి డీకే అరుణ



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ కు ఓట్లు అడిగే హక్కు లేదని బిజెపి జాతీయ ఉ పాధ్యక్షురాలు,ఎంపి అభ్యర్థి డీకే. అరుణ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రోజు మాగనూర్ మండలంలోని వాడ్వాట్,అడవి సత్యవార్,కోల్పూర్,ముడుమాల్, గుడెబల్లూర్, కృష్ణ మండలంలో చేగుంట,కున్సి, కొత్తపల్లి మాగనూరు మండలంలో వర్కూర్,నేరడగం మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ,శంకరోళ్ల రవికుమార్ మాగనూర్ ఎంపిపి శ్యామలమ్మ తోకలిసి ప్రచారం నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనలో మోదీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. హామీలు అమలు చేయలేని అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్, బిఆరెస్ కు ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో వజ్రాయుధం లాంటి ఓటుతో కాంగ్రెస్ విఆర్ఎస్లకు గుణపాఠం చెప్పాలన్నారు. మీ ప్రాంత ఆడబిడ్డను.. ఆదరించి ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి పాలమూరు అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎక్కడో కల్వకుర్తి నుంచి వచ్చినోళ్లను నమ్మితే మరోసారి మోసపోతారు తస్మాత్ జాగ్రత్త అన్నారు. ఇచ్చిన ఏ ఒక్క గ్యారంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని అన్నారు. ఇదేవిధంగా ప్రజలను మోసం చేసి నోటికొచ్చినట్లు మాట్లాడిన కెసిఆర్ ఎక్కడికి వెళ్ళాడో చూసాం... రేపు రేవంత్ కూ అదే పరిస్థితి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఫ్రీ బస్సు మహిళల మధ్య గొడవలు పెడుతోందని సీట్ల కోసం ఆడోళ్ళే కాదు మొగోళ్ళు కూడా కొట్లాడే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఫ్రీ బస్సు ఏమో గాని సరిపడా బస్సులు లేక బస్సు వచ్చినా సీట్లు దొరకక మహిళలు నరకం అనుభవిస్తున్నారని డికె అరుణ ఆందోళన వ్యక్తం చేశారు. అసలు ఈ స్కీం ఎవరు అడిగారని ఆమె నీలదీశారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రతి అభివృద్ధిలోనూ కేంద్రం నిదులే ఉ న్నాయన్నారు. పంచాయతీలకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి రుణాలు ఇచ్చాము,ముద్ర లోన్స్ ఇచ్చాము , స్ట్రీట్ వెండర్స్ కూ రుణాలు ఇచ్చాము ,ఉజ్వల గ్యాస్ కనెక్షన్స్ ,మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. అయోధ్యలో చుక్క రక్తపు బొట్టు చిందకుండా రామ మందిరం నిర్మించాం మరి కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ దేశంలో కాంగ్రెస్ లేదు, రాష్ట్రంలో లేదు మోదికి రాహుల్ కీ పొంతనే లేదని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని డికె అరుణ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలకు మ–రోసారి మోసపోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. పాలమూరు అభివృద్ధి చెందాలన్నా నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని కావాలన్నా ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాల్సిందిగా డీకే అరుణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మున్సిపల్ కౌన్సిలర్ ప్రసన్న, కచ్ వర్క్ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి, జి. నారాయణ, జయానందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.